


## తిరుగుబాటు

**మూలవాక్యము:-**

**లూకా 23:2** ఇతడు మా జనమును తిరుగబడ ప్రేరేపించుచు, కైసరునకు పన్నియ్యవద్దనియు, తానే క్రీస్తను ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమని ఆయన మీద నేరము మోపసాగిరి.

యేసు క్రీస్తు పైన మోపబడిన నేరములలో ఒక నేరము ఏమనగా జనములు ప్రభుత్వము పైన తిరుగుబాటు చేయునట్లు ఆయన ప్రేరేపించుచున్నాడు అనునది. కాని ఆయన ఆలాగున ఎవరిని ప్రేరేపించలేదు గాని తన పైన తిరుగుబాటు చేసిన వారిని గూర్చి ఆయన విజ్ఞాపనము చేయుచున్నాడు.

**యెషయా 53:12** కావున గొప్పవారితో నేనతనికి పాలు పంచిపెట్టెదను. ఘనులతో కలిసి అతడు కొల్లసొమ్ము విభాగించుకొనును. ఏలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను. అతిక్రమము చేయు వారిలో ఎంచబడినవాడాయెను. అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసిన వారిని గూర్చి విజ్ఞాపనము చేసెను.

**పరిశద్ధ గ్రంధంలో తిరుగుబాటును గూర్చిన అంశాన్ని ధ్యానం చేద్దాం.**

### I. ఎవరిపై తిరుగుబాటు చేసినారు:-

**1. యెహోవా మీద తిరుగుబాటు:-**

**సంఖ్యా 14:9** మెట్టుకు మీరు యెహోవా మీద తిరుగబడకుడి, ఆ దేశ ప్రజలకు భయపడకుడి, వారు మనకు ఆహారమగుదురు, వారి నీడ వారి మీద నుండి తొలగిపోయెను. యెహోవా మనకు తోడైయున్నాడు, వారికి భయపడకుడనిరి. ఆ సర్వసమాజము వారిని రాళ్లతో కొట్టి చంపవలెననగా

**సంఖ్యా 20:24** అహరోను తన పితరులతో చేర్చబడును; ఏలయనగా మెరీబా నీళ్ల యొద్ద మీరు నా మాట వినక నా మీద తిరుగుబాటు చేసితిరి. గనుక నేను ఇశ్రాయేలీయులకు ఇచ్చిన దేశమందు అతడు ప్రవేశింపడు.

**2. దేవుని నోటి మాటకు తిరుగబడుట:**

**ద్వితీ 9:23,** యెహోవా మీరు వెళ్లి నేను మీకిచ్చిన దేశమును స్వాధీనపరచుకొనుడని చెప్పి కాదేషు బర్నేయలో నుండి మిమ్ము పంపినప్పుడు మీరు మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనక ఆయన నోటి మాటకు తిరుగబడితిరి, ఆయన మాట వినలేదు.

**3. ఆత్మ మీద తిరుగుబాటు:**

**యెష 63:10** అయినను వారు తిరుగుబాటు చేసి ఆయన పరిశుద్ధాత్మను దుఃఖింపజేయగా ఆయన వారికి విరోధియాయెను. తానే వారితో యుద్ధము చేసెను.

**4. వెలుగు మీద తిరుగబడువారు కలరు:**

**యోబు 24:13** వెలుగు మీద తిరుగబడువారు కలరు వీరు దాని మార్గములను గురుతు పట్టరు దాని త్రోవలలో నిలువరు.

## II. ఎవరెవరు తిరుగుబాటు చేశారు:-

- **రాజులు :- దాని 9:5,6** మేమైతే నీ దాసులగు ప్రవక్తలు నీ నామును బట్టి మా రాజులకును మా యధిపతులకును మా పితరులకును యూదయ దేశ జనులకందరికిని చెప్పిన మాటలను ఆలకింపక నీ ఆజ్ఞలను నీ విధులను అనుసరించుట మాని, పాపులమును దుష్టులమునై చెడుతనమందు ప్రవర్తించుచు తిరుగుబాటుచేసిన వారము.
- **ప్రవక్తలు:- ద్వితీ 13:5:-**నీవు నడవవలెనని నీ దేవుడైన యెహోవా నీకాజ్ఞాపించిన మార్గములో నుండి నిన్ను తొలగించునట్లు ఐగుప్తు దేశములో నుండి మిమ్మును రప్పించి దాస్య గృహములో నుండి మిమ్మును విడిపించిన మీ దేవుడైన యెహోవా మీద తిరుగుబాటు చేయుటకు మిమ్మును ప్రేరేపించెను గనుక ఆ ప్రవక్తకేమి ఆ కలలుకను వాని కేమి మరణశిక్ష విధింపవలెను. అట్లు నీ మధ్య నుండి ఆ చెడుతనమును పరిహరింపవలెను.

  **ద్వితి 32:50,51** నీ సహోదరుడైన అహరోను హోరు కొండ మీద మృతి బొంది తన స్వజనుల యొద్దకు యొద్దకు చేరినట్లు నీవు ఎక్కబోవుచున్న కొండ మీద మృతి బొంది నీ స్వజనుల యొద్దకు చేరుదువు.
- **ఏలికలు:- యిర్మీ 2:8** యెహోవా యెక్కడ ఉన్నాడని యాజకులడుగుదురు, ధర్మశాస్త్రోపదేశకులు నన్నెరుగరు, ఏలికలును నా మీద తిరుగుబాటు చేయుదురు. ప్రవక్తలు బయలు పేరట ప్రవచనములు చెప్పుదురు. నిష్ ప్రయోజనమైన వాటిని అనుసరింతురు.
- **అధిపతులందరు:- హోషే 9:15** వారి చెడుతనమంతయు గిల్గాలులో కనబడుచున్నది; అచ్చటనే నేను వారికి విరోధినైతిని, వారి దుష్ట క్రియలను బట్టి వారి నికను ప్రేమింపక నా మందిరములో నుండి వారిని వెలివేతును; వారి యధిపతులందరును తిరుగుబాటు చేయువారు.
- **ఎఫ్రాయిమీయులు:- హోషే 7:13** వారి శ్రమ కలుగును; వారు నన్ను విసర్జించి తప్పిపోయియున్నారు; వారికి నాశనము కలుగును; వారు నా మీద తిరుగుబాటు చేసియున్నారు; వారికి క్షయము సంభవించును. నేను వారిని విమోచింపకోరియున్నను వారు నా మీద అబద్ధములు చెప్పుదురు.
- **యూదా వారు:- హోషే 11:12** ఎఫ్రాయిము వారు అబద్ధములతో నన్ను ఆవరించి యున్నారు; ఇశ్రాయేలు వారు మోసక్రియలతో నన్ను ఆవరించియున్నారు. యూదా వారు నిరాటంకముగా దేవుని మీద తిరుగుబాటు చేయుదురు, నమ్మకమైన పరిశుదద్ధ దేవుని మీద తిరుగబడుదురు.
- **ఇశ్రాయేలు వారు:- మీకా 1:13** లాకీషు నివాసులారా, రథములకు యుద్ధపు గుఱ్ఱములను కట్టుడి; ఇశ్రాయేలు వారు చేసిన తిరుగుబాటు క్రియలు నీ యందు కనబడినవి. అది సీయోను కుమార్తె పాపమునకు ప్రథమ కారణముగా ఉండును.
- **ఇశ్రాయేలీయులందరు:- దాని 9:11** ఇశ్రాయేలీలందరు నీ ధర్మశాస్త్రము నతిక్రమించి నీ మాట వినక తిరుగుబాటు చేసిరి. మేము పాపము చేసితిమి. గనుక నేను శపించెదనని నీవు నీ దాసుడగు మోషే ధర్మశాస్త్రమందు ప్రమాణము చేసియున్నట్లు ఆ శాపమును మా మీద కుమ్మరించితివి.
- **మంత్ర ప్రయోగపు కొడుకులు:- యెష 57:3,4** మంత్ర ప్రయోగపు కొడుకులారా, వ్యభిచార సంతానమా, వేశ్య సంతానమా, మీరక్కడికి రండి. మీరెవని ఎగతాళి చేయుచున్నారు? ఎవని చూచి నోరు తెరచి నాలుక చాచుచున్నారు? మీరు తిరుగుబాటు చేయు వారును అబద్ధికులును కారా?

## III. తిరుగుబాటు చేయుట పాపమా:-

**తిరుగుబాటు సోదె చెప్పుటతో సమానము:- 1 సమూ 15:23**

తిరుగుబాటు చేయుట సోదె చెప్పుటయను పాపముతో సమానము; మూర్ఖతను అగపరుచుట మాయా విగ్రహము గృహ దేవతలను పూజించుటతో సమానము. యెహోవా ఆజ్ఞను నీవు విసర్జింతివి గనుక నీవు రాజుగా ఉండకుండ ఆయన నిన్ను విసర్జించెననగా

## IV. తిరుగుబాటు యొక్క ప్రతిఫలాలు:-

- **కీడు జరుగుతుంది:- సామె 17:11** తిరుగుబాటు చేయువాడు కీడు చేయుటకే కోరును అట్టి వాని వెంట క్రూరదూత పంపబడును.
- **శిక్ష ఉంటుంది:- హోషేయ 5:2** వారు మితిలేకుండ తిరుగుబాటు చేసిరి. గనుక నేను వారినందరిని శిక్షింతును.
- **దండముతో శిక్షింపబడుదురు:- కీర్తన 89:32** నేను వారి తిరుగుబాటునకు దండముతోను వారి దోషములకు దెబ్బలతోను వారిని శిక్షించెదను.
- **కొట్టబడుదురు:- యెషయా 1:5** నిత్యము తిరుగుబాటు చేయుచు మీరేల ఇంకను కొట్టబడుదురు? ప్రతివాడు నడినెత్తిని వ్యాధి గలిగియున్నాడు. ప్రతి వాని గుండె బలహీనమయ్యెను.
- **శత్రువులకు అప్పగింపబడుదురు:- యోబు 8:4** నీ కుమారులు ఆయన దృష్టి యెదుట పాపము చేసిరేమో కావుననే వారు చేసిన తిరుగుబాటును బట్టి ఆయన వారిని అప్పగించెనేమో.

**మన కర్తవ్యం:- మన తిరుగుబాటును క్షమించుమని ప్రార్థించుట:- యిర్మీ 33:8**

వారు నాకు విరోధముగా చేసిన పాప దోషము నిలువకుండ వారిని పవిత్రపరుతును, వారు నాకు **విరోధముగా చేసిన దోషములన్నిటిని తిరుగుబాటులన్నిటిని క్షమించెదను.**

**ముగింపు:-**

ప్రియ సహోదరుడా! సహోదరి! మనము కూడా మన దైనందిన జీవితంలో ఎన్నో పర్యాయములు దేవుని పైనను ఆయన సేవకుల పైనను తిరుగుబాటు చేయుచున్నాము. గనుకనే మనము కీడును శిక్షను ప్రతిఫలముగా అనుభవిస్తున్నాము. ఈ ఉపవాస దినాలలో మనలో ఉన్న తిరుగుబాటు చేయు తత్వమును తీసివేయుమని, చేసిన తిరుగుబాటును క్షమించమని ప్రార్థించి క్షమించబడవలసిన వారమైయున్నాము.

అలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకనుగ్రహించునుగాక. ఆమేన్... ఆమేన్... ఆమేన్...